# అంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు

## అక్షర భారతి

- 2004 అక్టోబర్‌లో ప్రారంభం.
- 2008 చివరి నాటికి రాష్ట్రంలో అక్షరాస్యత రేటును 75 శాతం సాధించాలని నిర్ణయించారు.

## కిశోర బాలికా పథకం

- బాల్య వివాహాలను అరికట్టి సామాజిక దృక్పథాల్లో మార్పును తీసుకురావడం దీని లక్ష్యం.
- నూటికి నూరు శాతం బాలికలకు ప్రాథమిక విద్య అందేట్లు చేయడం.
- యుక్తవయసులో ఉన్న బాలికలకు అనువైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వడం ఈ పథకంలోని లక్ష్యాలు.

## ఇందిర ప్రభ

- 2004 నవంబర్ 19న గుంటూరు జిల్లా సిరిగొండాయ పాలెంలో ప్రారంభించారు.
- అసైన్డ్ భూములను వ్యవసాయ యోగ్యంగా అభివృద్ధి చేయడానికి ఉద్దేశించింది.
- దీన్ని సమగ్ర భూ అభివృద్ధి ప్రాజెక్ట్ (సీఎల్‌డీపీ) అంటారు.
- ఈ పథకానికి నాబార్డ్ 90 శాతం, లబ్ధిదారుడు 10 శాతం (శ్రమదానం ద్వారా) నిధులు సమకూర్చుకోవాలి.
- ఎస్సీలకు 50 శాతం, ఎస్టీలకు 10 శాతం కనీస భౌతిక, ఆర్థిక ప్రయోజనాలు కలగజేస్తారు.

## పొలం బడి

- 2005 జూన్‌లో తూర్పుగోదావరి జిల్లా తొర్రేడు గ్రామంలో ప్రారంభించారు.
- రాష్ట్ర రైతాంగానికి ఆధునిక వ్యవసాయంపై శిక్షణ ఇవ్వడంతోపాటు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారు.

## రాజీవ్ అభ్యుదయ యోజన

- 2005లో ప్రారంభించారు.
- వెనుకబడిన తరగతుల వృత్తినైపుణ్యం మెరుగు పరిచేందుకు శిక్షణ ఇస్తారు.

## అంబేద్కర్ జీవన ధార

- 2005 ఏప్రిల్ 14న హైదరాబాద్‌లో ప్రారంభించారు.
- 500 మంది నివసించే దళిత ప్రాంతాలకు రక్షిత మంచినీటిని అందిస్తారు.

## జననీ సురక్ష యోజన

- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలు, ఉచిత రవాణా

www.sakshieducation.com

సౌకర్యం కల్పిస్తారు.

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆడశిశువు జన్మిస్తే, ఆమె పేరు మీద రూ. 5000 బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తారు.

## రాజీవ్ గృహకల్ప

- 2005 జనవరి 9న రాజేంద్రనగర్ మున్సిపాలిటీలో అప్పటి సీఎం రాజశేఖరరెడ్డి ప్రారంభించారు.
- పట్టణ ప్రాంతాల్లోని అల్పాదాయ వర్గాలకు ఇళ్లు నిర్మించి ఇస్తారు.

## రాజీవ్ స్వగృహ

- 2006 సెప్టెంబర్‌లో రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో ప్రారంభించారు.
- మధ్యతరగతి ప్రజలకు ఇళ్లు నిర్మించి ఇస్తారు.

## పశు క్రాంతి

- 2007 సెప్టెంబర్ 6న కడప జిల్లా పులివెందులలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారు.
- ఈ పథకంలో పాడి పశువులను పంపిణీ చేస్తారు.

## భూ భారతి (కంప్యూటరైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్)

- 2008 నవంబర్ 1న నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ప్రారంభం
- దేశంలో మొదటిసారిగా మన రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారు.
- ఉపగ్రహ సాయంతో భూరికార్డులు సేకరించి, కంప్యూటరీకరిస్తారు.

## రైతు బాట

- వ్యవసాయ శాఖ రైతుబాట కార్యక్రమాన్ని 2011 ఆగస్ట్ 15న ప్రారంభించింది.
- విస్తరణ సేవలను రైతుల ముంగిటకు తీసుకెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం.
- స్థానిక పరిస్థితులను అవగాహన చేసుకొని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం.
- ప్రధాన పంటలకు సంబంధించి రైతులను పంటల వారీ బృందాలుగా ఏర్పరచడం దీని ఉద్దేశం.
- ఇప్పటి వరకు 1643 పంట బృందాలను ఏర్పాటుచేశారు.
- రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన అందించే నిధులతో శిక్షణ ఇస్తారు.
- రైతుబాటలో భాగంగా పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- రైతుబాట కార్యక్రమానికి ఆదర్శ రైతు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

## జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM)

- ఈ పథకం కింద 2012 సెప్టెంబర్ నాటికి దేశ వ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థలో 1.4 లక్షల ఆరోగ్య మానవ వనరులను జత చేర్చారు
- ప్రతి వెయ్యిమంది జనాభాకు ఒకరి చొప్పున ప్రతి గ్రామంలో ఆశ (Accredited Social Health Activists

(ASHAs)) కార్యకర్తలను ఏర్పాటు చేశారు.

- 2012 సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా 8.84 లక్షల ఆశ కార్యకర్తలను ఎంపిక చేయగా వారిలో 8.09 లక్షల మందికి శిక్షణ ఇచ్చి 7.96 లక్షల మందికి ఔషధ కిట్స్ అందించారు.
- ఎన్ఆర్‌హెచ్ఎం కింద దేశ వ్యాప్తంగా 459 జిల్లాల్లో 2024 వాహనాలు సంచార వైద్య యూనిట్లుగా సేవలందిస్తున్నాయి. 2012-13లో ఎన్ఆర్ఎంహెచ్ కింద రూ. 20,542 కోట్లు కేటాయించారు.

## బాలికా సమృద్ధి యోజన (బీఎస్‌వై)

- రాష్ట్రవ్యాప్తంగా బాలికల సంక్షేమం కోసం 1997లో ప్రారంభించారు.
- ఆడపిల్లల పట్ల ప్రజల దృక్పథాల్లో మార్పు తీసుకొని రావడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని ప్రసవమైన స్త్రీలను లబ్ధిదారులుగా ఎంపిక చేసి, వారికి కావాల్సిన అదనపు పౌష్టికాహారం అందిస్తారు.

## సమీకృత శిశు సంరక్షణ పథకం (Integrated Child Protection Scheme)

- రాష్ట్ర ప్రభుత్వం 2010 మే 5న ప్రారంభించింది.
- ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, ప్రైవేట్ రంగ సంఘాలు, సంస్థలు, సంబంధిత వ్యక్తులు అందజేస్తున్న సేవలను సమీకృతం చేసి, మహిళలు, శిశువులకు ప్రభావవంతమైన సంరక్షణ, సాధికారత కల్పించడమే ఈ పథకం ముఖ్యోద్దేశం.
- ఈ పథకం దుర్బలురైన శిశువులు, వలస వచ్చిన కుటుంబాలు, కటిక దారిద్ర్యంలో ఉన్న కుటుంబాలు, వివక్షకు గురైన ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీ కుటుంబాలు, మైనార్టీల పిల్లలు, హెచ్ఐవీ/ఎయిడ్స్ సోకిన శిశువులు, అనాథలు, మత్తు మందుకు బానిసలైన పిల్లలు, వీధి బాలలు, లైంగిక దోపిడీకి గురైన, అక్రమంగా తరలించిన పిల్లలు, ఖైదీల పిల్లలు మొదలైనవారికి చట్టబద్ధమైన రక్షణ, పునరావాస సేవలు అందిస్తుంది.
- ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో ఈ పథకం కింద 902 గ్రామ శిశు సంరక్షణ కమిటీలను (Village Child Protection Committees) ఏర్పాటు చేశారు.

## బాలికా శిశు సంరక్షణ పథకం

- 2005 ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చింది.
- బాలికలు స్కూల్లో పేరు నమోదు చేసుకుని, చదువు కొనసాగించేలా ప్రోత్సహించడం, కనీసం ఇంటర్ వరకు చదివేలా చేయడం ఈ పథకం ఉద్దేశం.
- బాలికలు 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాతే వివాహం చేసుకునేలా చూడడం.
- ఇద్దరు బాలికలు కలిగిన తర్వాత కుటుంబ నియంత్రణ పాటించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించడం.
- బాలికల హక్కులను పరిరక్షించడం, వారికి సామాజిక, ఆర్థిక సాధికారిత కల్పించడం.
- బాలికలకు వ్యతిరేకంగా ఉండే ప్రతికూల సాంస్కృతిక ధోరణులు, ఆచారాలను పారదోలడం దీని ప్రధాన ఉద్దేశం.
- ఈ పథకం అమలు, ప్రణాళిక, పర్యవేక్షణ, మదింపులకు నోడల్ ఏజెన్సీ - మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ

www.sakshieducation.com

## రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం

- మహారాష్ట్రలోని థానే జిల్లా పల్ఘర్ పట్టణంలో 2013 ఫిబ్రవరి 6న ప్రారంభించారు.
- ఇది జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్ఆర్హెచ్ఎం) లో ఒక భాగం
- 18 ఏళ్ల లోపు వయసు కలిగిన పిల్లలకు ఆరోగ్య సేవలందించడం ఈ పథక ముఖ్య ఉద్దేశం.
- పుట్టుకతోనే వచ్చే లోపాలు, వ్యాధులను తొందరగా నిర్ధారించి తద్వారా శిశుమరణాలను నివారించడానికి ఈ కార్యక్రమం ప్రారంభించారు.
- దీని ద్వారా దేశంలోని 27 కోట్ల మంది బాలబాలికలు లబ్ధి పొందనున్నారు.

## నేషనల్ మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎంబీఎస్)

- 1995 ఆగస్ట్ 15న ప్రారంభం
- జాతీయ సామాజిక సహాయక కార్యక్రమం (నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్) పథకాల్లో ఒకటి.
- గర్భిణీలు ఇందులో లబ్ధిదారులు.
- ప్రసవానికి ముందు 8 నుంచి 12 వారాల మధ్యలో సేవలు అందిస్తారు.
- నూతన శిశువుకు పోలియో, బీసీజీ మొదలైన వ్యాధి నిరోధక టీకాలిస్తారు.
- నిధులు కేంద్రం సమకూరుస్తుంది.

## యుక్త వయసులో ఉన్న బాలికల కోసం అభివృద్ధి పథకం (అడొల్సెంట్ గర్ల్స్ స్కీమ్)

- 11 నుంచి 17 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలలో సరైన శారీరక, మానసిక వృద్ధిని పెంపొందింప జేయడానికి ఉద్దేశించింది.
- వారిలో పౌష్టికాహార లోపాన్ని తొలగించి, వారిని ఆరోగ్యవంతులుగా చేయడం, అక్షరాస్యతను పెంచడం, నైపుణ్యాలను అభివృద్ధి చేసి భవిష్యత్‌లో బాధ్యత కలిగిన ఆదర్శప్రాయమైన తల్లులుగా తీర్చిదిద్దటం ఈ పథకంలోని అంశాలు.

## సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం(ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్)

- ఇది జాతీయ కార్యక్రమం. 1975లో ప్రారంభించారు.
- కేంద్ర ప్రభుత్వ నిధులతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అమలు పరుస్తున్నారు.
- లబ్ధిదారులు: గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాలలోపు చిన్న పిల్లలు
- పోషకాహారాన్ని అందించి పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదలను పెంపొందించడం. మరణాల రేటు, అనారోగ్యం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం ఈ పథక లక్ష్యాలు.
- శిశువుల పౌష్టికాహార అవసరాలను తల్లులు గ్రహించేటట్లు ప్రచారం చేయడం ఈ పథకంలో భాగం.
- లబ్ధిదారులకు పౌష్టికాహారం, విటమిన్ –ఎ, ఐరన్, ఫోలిక్ యాసిడ్, టీకాలు, ఆరోగ్య పర్యవేక్షణ, మంచినీటి సదుపాయం, పారిశుద్ధ్యం మొదలైన సౌకర్యాలు అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా అందిస్తారు.

## సప్లిమెంటరీ న్యూట్రిషన్ పథకం

- వెనుకబడిన, బలహీన వర్గాల్లో (ఎస్సీ, ఎస్టీ, భూమిలేని శ్రామికులు, మురికివాడల్లో నివసిస్తున్న ప్రజలు)ని

www.sakshieducation.com

గర్భిణీ స్త్రీల్లో 40 శాతం మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి వారికి పౌష్టికాహారాన్ని ముఖ్యంగా అప్పటి కప్పుడు తినగలిగేటట్లు (రెడీ టు ఈట్) అందించటం.

- ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలకు రోజూ 60 గ్రాముల పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు.
- ఈ పథకానికి నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

## జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (National Rural Livelihoods Mission)

- స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (ఎస్‌జీఎస్‌వై) స్థానంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2011 జూన్‌లో జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM) ను ప్రారంభించింది.
- దీని అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో నిధులు అందిస్తాయి.
- గ్రామీణ పేదల కుటుంబాలకు సుస్థిరమైన జీవనోపాధి పద్ధతులు, మెరుగైన ఆర్థిక సేవలు అందుబాటులోకి తేవడం ద్వారా సమర్థవంతమైన, ప్రభావవంతమైన సంస్థాగత వేదికలను కల్పించడమే ఈ మిషన్ ఉద్దేశం.
- ఈ మిషన్‌ను స్వయం సహాయక బృందాలు, సమాఖ్య సంస్థల ద్వారా అమలు చేస్తారు.

## రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన

- ఈ పథకం కింద అసంఘటిత రంగంలో పనిచేస్తున్న శ్రామికుల కుటుంబాలకు సంవత్సరానికి ₹30,000 వరకు స్మార్ట్ కార్డ్ ఆధారిత నగదు రహిత ఆరోగ్య బీమా అందజేస్తారు.
- నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో చెల్లిస్తాయి.
- ఈ పథకం 27 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలవుతోంది.
- 2012 డిసెంబర్ నాటికి 3.34 కోట్ల స్మార్ట్ కార్డులను జారీ చేశారు.

## జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ పునర్నవీకరణ మిషన్

- పట్టణీకరణకు సంబంధించిన ప్రతిష్ఠాత్మక జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ పునర్నవీకరణ మిషన్ (JNNURM)ను 2005 డిసెంబర్‌లో ప్రారంభించారు.
- ఈ మిషన్ కింద నగరాల్లో మౌలిక వసతులు, గృహనిర్మాణం, సామర్థ్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం గణనీయమైన ఆర్థిక సహకారం అందిస్తుంది.
- ఈ మిషన్‌లోని మొత్తం నాలుగు అంశాల్లో రెండు అంశాలు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల ప్రాథమిక అవసరాలు, నివాసానికి సంబంధించినవి.

  అందులో **ఒకటి:** బేసిక్ సర్వీసెస్ టు అర్బన్ పూర్ (BSUP). దీన్ని ఎంపిక చేసిన 65 నగరాల్లో అమలు చేస్తారు.

  **రెండోది:** సమీకృత గృహ నిర్మాణం, మురికివాడల అభివృద్ధి కార్యక్రమం (Integrated Housing and Slum Development Programme (IHSDP). దీన్ని అన్ని నగరాలు, పట్టణాల్లో అమలు చేస్తారు.

  జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ పునర్నవీకరణ మిషన్‌ను 2014 మార్చి వరకు పొడిగించారు.

## రోష్ని

- గ్రామీణాభివృద్ధి శాఖ 2013 జూన్ 7న దేశంలోని 24 అత్యంత నక్సలైట్ ప్రభావిత జిల్లాల్లో ప్రవేశపెట్టింది.

www.sakshieducation.com

- ఈ పథకం ద్వారా 50,000 మంది గిరిజన యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తారు.
- లబ్ధిదారుల వయసు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను 75:25 నిష్పత్తిలో సమకూరుస్తాయి.
- లబ్ధిదారుల్లో 50 శాతం మంది మహిళలు ఉంటారు.

## ఇందిరమ్మ జీవిత బీమా పథకం

- 2008 ఏప్రిల్‌లో ప్రారంభం
- రాష్ట్రంలో 52 లక్షల మంది భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలకు ఈ పథకం వర్తిస్తుంది.

**లబ్ధి వివరాలు..**

- ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 75,000 చెల్లిస్తారు.
- సహజ మరణం పొందితే రూ. 30,000 చెల్లిస్తారు.
- అంగవైకల్యం సంభవిస్తే రూ. 75,000 చెల్లిస్తారు.
- పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ. 37,500 చెల్లిస్తారు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఒక్కొక్కరికి ₹ 320 వార్షిక ప్రీమియం చెల్లిస్తాయి.
- ఇది ఆమ్ ఆద్మీ బీమా యోజన (ఏఏబీవై)లో భాగం.

## రాజీవ్ పల్లెబాట

- 2004 జూన్ 13న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి ప్రారంభం
- ప్రజలు, నాయకులతో నేరుగా మాట్లాడటానికి, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విధానాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రవేశపెట్టారు.

## రాజీవ్ నగరబాట

- 2005 జనవరి 9న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని రాజేంద్రనగర్ పట్టణ ప్రాంతంలో ప్రారంభించారు.
- ప్రజాసమస్యలు తెలుసుకొని కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించిన పథకమిది.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ

- 2007 ఆగస్ట్ 15న ప్రారంభించారు.
- దీనికింద ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పేదలకు ఆధునిక శస్త్ర చికిత్సలు, థెరపీలు నిర్వహిస్తారు.
- 2008 అక్టోబర్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారు.
- ఈ పథకానికి బీమా కంపెనీగా ఒమన్ దేశానికి చెందిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ వ్యవహరిస్తోంది.
- ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఈ పథకాన్ని పర్యవేక్షిస్తుంది. దీనికి ఛైర్మన్‌గా సీఎం వ్యవహరిస్తారు.
- తెల్లరేషన్‌కార్డు ఉన్న కుటుంబాలకు 2 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తారు.

- ఆరోగ్య శ్రీ 1, 2లను 938 వ్యాధులకు చికిత్స అందించడానికి రూపొందించారు.
- అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ కార్డులు ఇస్తారు.
- ప్రభుత్వం బీమా ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది.

## జాతీయ ఆహార భద్రతా మిషన్

- సాగు విస్తీర్ణాన్ని, ఉత్పాదకతను పెంచడం, భూ సారాన్ని పునరుద్ధరించడం ద్వారా 11వ పంచవర్ష ప్రణాళిక చివరి నాటికి బియ్యం, గోధుమ, పప్పుధాన్యాల ఉత్పత్తిని వరుసగా 10, 8, 2 మిలియన్ టన్నుల మేర పెంచడానికి ఉద్దేశించారు.
- దీంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించడం, వ్యవసాయ ఆదాయాన్ని పెంచడం ద్వారా లక్షిత జిల్లాల్లో రైతుల్లో విశ్వాసాన్ని పాదుకొల్పడం లక్ష్యాలు.
- దీనికోసం జాతీయ ఆహార భద్రతా మిషన్ (National Food Security Mission (NFSM)ను 2007-08లో ప్రారంభించారు.

## ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన

రోడ్డు సౌకర్యం లేని జనావాస ప్రాంతాలను రహదారుల ద్వారా ఇతర ప్రాంతాలతో అనుసంధానించేందుకు ఈ పథకాన్ని 2000 డిసెంబర్‌లో ప్రారంభించారు. అప్పటి నుంచి 1,26,176 జనావాస ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో కలిపేందుకు 4,74,528 కిలోమీటర్ల పొడవైన రోడ్లను నిర్మించారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే పథకం.

## బంగారు తల్లి

- 2013 జూన్ 19న చట్టం చేశారు
- ఆడపిల్లల సంఖ్య పెంపుదల(లింగ వివక్షను పార దోలడానికి), ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేశారు.
- 2013 మే 1 నుంచి పుట్టిన బాలికలకు వర్తిస్తుంది.
- తెల్లరేషన్‌కార్డు ఉండి కేవలం ఇద్దరు ఆడపిల్లలున్న కుటుంబాలకు వర్తిస్తుంది.
- ఆర్థిక సహాయాన్ని ఆధార్ ఆధారిత నగదు బదిలీ పథకం ద్వారా బ్యాంకు ఖాతాకు జమచేస్తారు.
- పథకాన్ని అమలుచేయడంలో నిర్లక్ష్యం వహించే అధికారులకు రూ.10 వేల వరకు జరిమానా విధిస్తారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.
- ఆడపిల్ల జన్మించినప్పటి నుంచి డిగ్రీ వరకు (21 సంవత్సరాలు) ఏడాదికి కొంత మొత్తం చెల్లిస్తారు.

## బంగారు తల్లి పథకం వివరాలు

| వయస్సు | దశ | మొత్తం (రూ.) |
|---|---|---|
| పుట్టగానే | జనన నమోదు సమయంలో | 2,500 |
| 1 -2 సంవత్సరాల వరకు | టీకాల నిమిత్తం సంవత్సరానికి | 1,000 |
| 3 – 5 సంవత్సరాల వరకు | అంగన్‌వాడి సంవత్సరానికి | 1,500 |
| 6 – 10 సంవత్సరాల వరకు | 1 – 5వ తరగతి వరకు సంవత్సరానికి | 2,000 |
| 11 – 13 సంవత్సరాల వరకు | 6 – 8వ తరగతి వరకు సంవత్సరానికి | 2,500 |
| 14 – 15 సంవత్సరాల వరకు | 9 – 10వ తరగతి వరకు సంవత్సరానికి | 3,000 |
| 16 – 17 సంవత్సరాల వరకు | 11 – 12వ తరగతి వరకు సంవత్సరానికి | 3,500 |
| 18 – 21 సంవత్సరాల వరకు | గ్రాడ్యుయేషన్: 4 ఏళ్లు సంవత్సరానికి | 4,000 |

★ ఇంటర్ తర్వాత చదువు ఆపేస్తే పెళ్లి ఖర్చులకు రూ.50,000,

★ గ్రాడ్యుయేషన్ తరువాత ఆపేస్తే రూ.1 లక్ష ఇస్తారు.

## వైఎస్ఆర్ అభయ హస్తం

- ఈ పథకాన్ని 2008 ఫిబ్రవరి 6న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ప్రారంభించారు.
- 2009 నవంబర్ 1న మాజీ సీఎం కె.రోశయ్య వైఎస్ఆర్ అభయహస్తంగా మార్చారు.
- 18 నుంచి 59 సంవత్సరాల వయస్సుగల స్త్రీలు రోజుకు ఒక్క రూపాయి (సంవత్సరానికి 365 రూపాయలు) చొప్పున ప్రీమియం చెల్లిస్తూ ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది.
- సభ్యురాలు సహజ మరణం పొందితే రూ. 30,000, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 75,000 నామినీకి అందిస్తారు.
- సభ్యురాలి ఇద్దరు పిల్లలకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (10 + 2, 10 + ఐటీఐ, 9, 10, ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్) వరకు నాలుగు సంవత్సరాలు నెలకు రూ. 100 చొప్పున (సంవత్సరానికి రూ. 1200) ఉపకార వేతనం చెల్లిస్తారు.
- 60 సంవత్సరాలు పైబడిన మహిళలకు రూ. 500 నుంచి రూ. 2200 వరకు పెన్షన్ అందిస్తారు.
- ఈ పథకం స్వయం సహాయక బృందం మహిళలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తుంది.
- రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ)లో భాగంగా అమలు చేస్తోంది.
- ఈ పథకానికి సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్ఈఆర్పీ) నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది.

www.sakshieducation.com

## ఇందిరాక్రాంతి పథం (ఐకేపీ)

- 2005-06లో ప్రారంభించారు
- ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలనకు ఇది సమగ్ర పథకం
- రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వెలుగు, డ్వాక్రా పథకాలను విలీనం చేసి ఐకేపీగా మార్చారు.
- మహిళా సాధికారత పెంచడం, మహిళా స్వయం సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించడం ద్వారా మహిళలను లక్షాధికారులుగా చేయడమే ఈ పథకం లక్ష్యం.
- గ్రామాల్లో 80 లక్షల పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు ఉద్దేశించిన పథకం ఇది.
- ఐకేపీని గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) అమలు చేస్తుంది.
- మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంది.

## అమ్మ హస్తం

- 2013 ఏప్రిల్ 11న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.
- 2.25 కోట్ల తెల్లరేషన్ కార్డు దారులకు లబ్ధి చేకూరుతుంది.
- చౌక ధరల డిపోల ద్వారా ప్రతినెలా 9 రకాల నిత్యావసర వస్తువులను రూ. 185కే అందిస్తారు.

### ఈ పథకంలో ఇచ్చే 9 వస్తువులు

| | | |
|---|---|---|
| 1. | కందిపప్పు (కేజీ) | రూ. 50 |
| 2. | గోధుమలు (కేజీ) | రూ. 7 |
| 3. | గోధుమ పిండి (కేజీ) | రూ. 16.50 |
| 4. | చక్కెర (అరకేజీ) | రూ. 6.75 |
| 5. | పామాయిల్ (కేజీ) | రూ. 40 |
| 6. | పసుపు (100 గ్రాములు) | రూ. 10 |
| 7. | చింతపండు (అరకేజీ) | రూ. 29.75 |
| 8. | కారం (పావుకేజీ) | రూ. 20 |
| 9. | ఉప్పు (కేజీ) | రూ. 5 |
| | **మొత్తం** | **రూ. 185** |
| | **మార్కెట్ ధర** | **రూ. 292** |
| | **మిగులు** | **రూ. 107** |

## రాజీవ్ ఆవాస్ యోజన (ఆర్ఎవై)

- 2009లో మురికివాడలను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రారంభించిన పథకం ఇది.

## దీపం పథకం

- ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, డ్వాక్రా గ్రూపు మహిళలకు సిలిండర్‌తో పాటు గ్యాస్‌స్టౌవ్‌ను అందజేస్తారు. సబ్సిడీ కింద గ్యాస్ కనెక్షన్ ధర రూ. 1250.

## రైతుశ్రీ – వడ్డీలేని పంట రుణాలు

- దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. (సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి). సంవత్సరంలోపే పంటరుణాలు తిరిగి చెల్లించే రైతులకు ఈ పథకం వర్తిస్తుంది. ఒక లక్ష వరకు వడ్డీలేని పంట రుణాలు అందిస్తారు. రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు పావలా వడ్డీ పథకాన్ని కల్పిస్తారు.

## ఎన్ఆర్ఈజీపీ:(నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రామ్)

- 2005 సెప్టెంబర్ 19న ఎన్ఆర్ఈజీపీ చట్టం చేశారు.
- 2006 ఫిబ్రవరి 2న ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో దీన్ని ప్రారంభించారు.
- 2009 అక్టోబర్ 2న దీనిపేరును మహాత్మాగాంధీ ఎన్ఆర్ఈజీపీగా మార్చారు.
- ఎన్ఆర్ఈజీపీ యాక్ట్ ప్రకారం ఆరు నెలలలోపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలుపర్చాలి.
- దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని మొదటి విడతగా 200 జిల్లాల్లో అమలు చేశారు.
- దేశంలోని మొత్తం 640 జిల్లాల్లోని 614 జిల్లాల్లో ఇది అమలు జరుగుతోంది.
- ఏపీలో మొదటి దశలో 13 జిల్లాల్లో అమలు చేశారు. ప్రస్తుతం 22 జిల్లాల్లో అమలవుతోంది (హైదరాబాద్ తప్ప)
- రెండో దశలో 2007 మేలో ఆరు జిల్లాల్లో అమలు చేశారు. 1. శ్రీకాకుళం, 2. ప్రకాశం, 3. గుంటూరు, 4. నెల్లూరు, 5. కర్నూలు, 6. తూర్పు గోదావరి.
- మూడో దశలో 2008, ఏప్రిల్ 1న మూడు జిల్లాల్లో ప్రవేశపెట్టారు. 1. విశాఖపట్నం, 2. పశ్చిమ గోదావరి, 3.కృష్ణా
- ప్రారంభంలో ఈ పథకాన్ని వంద రోజులకు, రోజు వేతనం రూ. 100గా నిర్ణయించారు.
- ప్రస్తుతం కేంద్రంలో రోజు వేతనం రూ. 115 చెల్లి స్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 149 అందిస్తోంది.
- ఈ పథకానికి అయ్యే వ్యయాన్ని కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు 90:10 నిష్పత్తిలో భరిస్తాయి.
- మొత్తం నిధుల్లో 60 శాతం వేతనాల కోసం, మిగిలిన 40 శాతం పనిముట్ల కోసం ఉపయోగించాలి.
- ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజుల్లో పని కల్పించాలి. లేదంటే రోజు వేతనంలో 50 శాతం నష్టపరిహారంగా చెల్లించాలి.
- ఈ పథకాన్ని అమలు చేయడంలో విఫలమైన అధికారులకు రూ. 1000 వరకు జరిమానా విధించవచ్చు.
- ఉపాధిహామీ పనిని ఆ గ్రామానికి ఐదు కిలో మీటర్లలోపు కల్పించాలి.

www.sakshieducation.com

- ఈ పథకంలో విలీనమైన పథకాలు. 1. నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ (ఎన్ఎఫ్‌డబ్ల్యూపీ -2004), 2. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (ఎస్‌జీఆర్‌వై-2001)
- సంవత్సరం ప్రీమియం కింద ఒకరోజు వేతనాన్ని చెల్లిస్తే, ఉపాధి కోసం వెళ్లిన వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ. 50,000 బీమా కల్పిస్తారు.
- ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాగాస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నారు.

## పావలా వడ్డీ పథకం

- 2004-05లో ప్రారంభం.
- స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలపై సబ్సిడీ (3 శాతం వడ్డీ) ఇచ్చే పథకం
- రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలతో పాటు 2010 జూలై 1 నుంచి 2015 మధ్య కొత్తగా ఏర్పాటు చేసే సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు ఇది వర్తిస్తుంది.
- దీన్ని నూతన పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహక విధానం 2010-2015 కింద ఏర్పాటు చేశారు.
- షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్, ఎస్ఐడీబీఐ ద్వారా రుణాలు పొందే పరిశ్రమలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు.

## రాజీవ్ యువశక్తి కార్యక్రమం

- 2004, నవంబర్ 19న ప్రారంభించారు.
- అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు పరిశ్రమలు, సేవలు, బిజినెస్ రంగాల్లో స్వయం ఉపాధి పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహకరిస్తుంది.
- నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి 50 వేల నుంచి లక్ష వరకు వ్యక్తిగత రుణాలు, 5 లక్షల వరకు గ్రూప్ రుణం ఇస్తారు.

## డ్వాక్రా (డెవలప్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్)

- 1982 సెప్టెంబర్‌లో ప్రారంభించారు.
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తున్నాయి. (1996 నుంచి యూనిసెఫ్ తమ నిధులను ఆపేసింది)
- స్వయం సహాయక సంఘాలతో ఏర్పడిన ఈ పథకం మన రాష్ట్రంలో స్త్రీల సాంఘిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించి గ్రామీణ స్త్రీల పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుంది.
- స్త్రీలలో వ్యవస్థాపన నైపుణ్యాలను పెంచడానికి శిక్షణ ఇస్తారు.
- ఆర్థిక కార్యకలాపాలన్నీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) నేతృత్వంలో జరుగుతాయి.
- గ్రామ స్థాయిలో సమితి అభివృద్ధి అధికారి (బీడీవో), మండలాభివృద్ధి అధికారి (ఎండీవో) పర్యవేక్షణలో గ్రామ పంచాయతీలు ప్రధాన పాత్ర వహిస్తాయి.
- జిల్లా మహిళా సహాయ ప్రాజెక్టు అధికారి జిల్లాలో కార్యక్రమాలను సమీక్షిస్తారు.
- కేవలం ఆదాయాన్ని పెంచే శిక్షణే కాకుండా మహిళలకు అక్షరాస్యత కల్పించే, మాతా శిశు ఆరోగ్యం మొదలైన అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తారు.

www.sakshieducation.com

- దీని అమలులో నెల్లూరు జిల్లా ప్రథమస్థానంలో, ఖమ్మం జిల్లా రెండో స్థానంలో, గుంటూరు జిల్లా చివరి స్థానంలో ఉన్నాయి.
- ఈ పథకాన్ని 1999 ఏప్రిల్ 1న స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (ఎస్‌జీఎస్‌వై) పథకంలో విలీనం చేశారు.

## ఇందిరా ఆవాస్ యోజన: (ఐఏవై)

- 1985–86 లో ప్రారంభించారు.
- జవహర్ రోజ్‌గార్ యోజనలో ఒక భాగం
- దారిద్ర్య రేఖకు దిగువన (ఎస్సీ, ఎస్టీలకు చెందిన నిరుపేదలకు, విముక్తి పొందిన బానిసలు) ఉన్న ప్రజలకు గృహ నిర్మాణం కోసం ఉద్దేశించింది.

**కొత్త మార్గదర్శకాలు:**

- ఈ పథకంలో 2013 మే 13న భారత ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. వాటి ప్రకారం...
- మైదాన ప్రాంతాల్లో ప్రతి ఇంటికి అయ్యే ఖర్చును రూ. 45,000 నుంచి రూ. 70,000కు పెంచారు.
- కొండ ప్రాంతాల్లోని ఇంటికి రూ. 48,500 నుంచి రూ. 75,000కు పెంచారు.
- భూమిలేని వారికి భూమిని కొనడానికి సహాయాన్ని రూ. 10,000 నుంచి రూ. 20,000కు పెంచారు.
- ప్రతి ఇంటికీ టాయిలెట్ తప్పనిసరి చేశారు.

## సమగ్ర ఆవాస్ యోజన(ఎస్ఏవై)

- 1999–2000లో ప్రారంభం.
- ఇంటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించడానికి ప్రారంభించిన పథకం.

## రాజీవ్ ఉద్యోగ శ్రీ

- 2007 జూలైలో ప్రారంభించారు.
- నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం ఉద్దేశం.
- ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే రెండు సంవత్సరాల్లో 10 లక్షల మంది విద్యావంతులైన నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం, ఉపాధి కల్పించడం దీని లక్ష్యం (ప్రైవేట్ రంగంలో).
- రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీని ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ కింద నెలకొల్పారు.
- విభిన్న రంగాల్లో ఉపాధి సామర్థ్యాన్ని గుర్తించి, వాటి అవసరాలకు అనుగుణంగా స్వల్పకాలిక కోర్సుల్లో యువతకు శిక్షణ ఇస్తారు.

## సంక్షేమబాట

- 2008 మార్చి 1న ప్రారంభం.
- అధికారులు సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను తీర్చే సంక్షేమ కార్యక్రమం



www.sakshieducation.com

ఇది.

- వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పిస్తారు.

## రైతుబంధు పథకం

- 2008లో ప్రారంభం.
- రైతు తన ధాన్యాన్ని గోదాంలలో నిల్వ చేసుకోవడానికి ఉద్దేశించింది.
- ఈ నిల్వలపై 90 రోజుల వరకు ఉచితంగా రుణ సదుపాయం కల్పిస్తారు.

## జనశ్రీ బీమా యోజన

- కుటుంబ వార్షిక ఆదాయం రూ. 20 వేలలోపు ఉండి, ఒక్కరే బాలిక ఉన్న కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది.
- 9 నుంచి 12వ తరగతి వరకు సంవత్సరానికి రూ. 1200 స్కాలర్‌షిప్ అందజేస్తారు.
- 20 సంవత్సరాలు నిండిన తర్వాత 1 లక్ష రూపాయలు ఇస్తారు.
- ఈ పథకం అమలు కోసం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఎల్ఐసీతో ఒప్పందం చేసుకుంది.

## రాజీవ్ యువ కిరణాలు (ఆర్‌వైకే)

- 2011 ఆగస్ట్ 20న ప్రారంభించారు
- ప్రతి ఇంటిలో ఒకరిని ఉద్యోగిగా చేయడానికి ప్రారంభించిన పథకం ఇది.
- 2014 చివరి నాటికి 15 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యం (ప్రైవేట్ రంగంలో)
- ఆర్‌వైకేని అమలుచేయడానికి సీఎం అధ్యక్షతన ఒక అత్యున్నత స్థాయి కమిటీ, (రీకాప్: రాజీవ్ ఎడ్యుకేషన్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్), ఒక మిషన్ (రీమాప్: రాజీవ్ ఎడ్యుకేషన్ అండ్ ఎంప్లాయ్ మెంట్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఏర్పాటు చేశారు.
- జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. ఈ కమిటీ 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించి కార్యక్రమం అమలును పర్యవేక్షిస్తుంది.

## మీ సేవ

- 2011 నవంబర్ 14న తిరుపతిలో ప్రారంభించారు.
- చిత్తూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేశారు.
- ఇందులో ఈ-సేవ, ఏపీ ఆన్‌లైన్ పథకాలను కలిపారు.
- సులభంగా, వేగంగా అనే ట్యాగ్‌లైన్ పెట్టారు.
- మీ సేవ కేంద్రాల నుంచి సేవలను పొందే వ్యక్తి చెల్లించాల్సిన రుసుం రూ. 30.
- మీసేవ ద్వారా డిజిటల్ సంతకాలతో ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్న తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.



www.sakshieducation.com

## బాలకిరణాలు

- 2012 జనవరి 2న శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభం
- 8 నుంచి పదో తరగతి చదువుతున్న బాలబాలికలకు వృత్తి విద్యా శిక్షణ ఇవ్వడం దీని లక్ష్యం.
- విద్యతోపాటు ఉపాధికి తోడ్పడే వృత్తి విద్యా కోర్సులను పాఠశాల స్థాయి నుంచి ప్రారంభిస్తారు.

## చిన్నారి చూపు

- 2012 అక్టోబర్ 29న ప్రారంభం
- పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కంటిచూపు, కళ్ల సంరక్షణకు సంబంధించిన పథకం ఇది.
- ఈ పథకంలో మూడు దశలు ఉంటాయి.
- 1. కంటి పరీక్షలు చేయడం, 2. అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేయటం 3. కంటి ఆపరేషన్లు నిర్వహించడం

## బాలిక అమృత పథకం

- 2013 నవంబర్ 14న ప్రారంభం
- నవజాత శిశువులకు పోషక విలువలు గల ఆహారం అందించే లక్ష్యంతో దీన్ని ప్రారంభించారు.
- ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 75 కోట్లు మంజూరు చేసింది.

## మన బియ్యం

- 2013 జనవరి 16న (7 జిల్లాల్లో) ప్రారంభం
- ఏ ప్రాంతంలో పండిన ధాన్యాన్ని ఆ ప్రాంతంలోనే సేకరించి మరపట్టించి, ఆ ప్రాంత చౌక ధరల డిపోల ద్వారా తెల్లరేషన్ కార్డుదారులకు ఒక్క రూపాయికే కిలో బియ్యం అందజేసే పథకం.
- మొదట కరీంనగర్, వరంగల్, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో ప్రారంభించారు.
- ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సేకరణలో వికేంద్రీకరణ విధానాన్ని అనుసరిస్తోంది.

## ఇందిరమ్మ కలలు

- 2013 ఏప్రిల్ 5న ప్రారంభం
- 2013 ఫిబ్రవరి 2న ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికా చట్టాన్ని తీసుకొచ్చారు.
- ఈ చట్టంపై అవగాహన కల్పించడానికి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా 2013 ఏప్రిల్ 5న పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రారంభించారు.
- ప్రజాప్రతినిధులు ఎస్సీ, ఎస్టీ కాలనీలను సందర్శించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు.

## ఇందిరమ్మ పథకం

- INDIRAMMA (ఇంటిగ్రేటెడ్ నోవెల్ డెవలప్‌మెంట్ ఇన్ రూరల్ ఏరియాస్ అండ్ మోడల్ మున్సిపల్ ఏరియాస్)
- 2006 ఏప్రిల్ 1న పశ్చిమ గోదావరి జిల్లా ఆలమూరు మండలంలోని పశ్చిమకండ్రిక గ్రామంలో ప్రారంభించారు.
- ఈ పథకం కింద అన్ని ప్రాంతాలలోని నిరుపేదలకు పక్కా గృహాలు, విద్యాసౌకర్యం, వైద్యం, రోడ్లు, మురుగునీటి పారుదల, వ్యక్తిగత మరుగుదొడ్లు, విద్యుత్, మంచినీటి సదుపాయాలు, పెన్షన్ మొదలైనవి కల్పిస్తారు.

## పేదరికంపై వివిధ కమిటీలు

| నిపుణులు | సంవత్సరం | మొత్తం పేదరికం | కొలమానం |
|---|---|---|---|
| 1. పీడీ ఓఝా | 1960-61 | 44.0 శాతం | గ్రామీణ నెలవారీ తలసరి వినియోగం రూ. 8-11లుగా వుంది |
| 2. పీకే బర్దన్ | 1960-61 | | నెలవారీ తలసరి ఆదాయ వ్యయం రూ.15(1960-61 ధరల్లో) |
| | 1967-68 | | అగ్రికల్చర్ లేబర్ ప్రైస్ ఇండెక్స్ ద్వారా |
| 3. బీఎస్ మిన్హాస్ | 1956-57 | | రూ. 20లు 1960 - 61 ధరల్లో |
| 4. ఎం.అహ్లువాలియా | 1956-57 | | రూ. 15 (1960-61 ధరల్లో) గ్రామీణ ప్రాంతాల్లో, రూ. 20లు పట్టణ ప్రాంతాల్లో.. |
| 5. దండేకర్ అండ్ రథ్ | 1960-61 | 41.0 శాతం | రూ. 15 (1960-61 ధరల్లో) గ్రామీణ ప్రాంతాల్లో, రూ. 20 పట్టణ ప్రాంతాల్లో |
| 6. వీఎం దండేకర్ | 1971-72<br>1977-78 | | రూ. 54.4 (1977-78 ధరల్లో) |
| 7. మిన్హాస్, జైన్ టెండూల్కర్ | 1987-88 | 42.7 శాతం | రూ. 122.6 గ్రామీణ ప్రాంతాల్లో, రూ. 158.3 పట్టణ ప్రాంతాల్లో |
| 8. లక్డావాలా | 1993-94 | 32.4 శాతం | లక్డావాలా కమిటీ చౌకదుకాణాల ద్వారా కూడా కనీస వస్తువులను పొందలేని స్థితిని ఆధారంగా చేసుకుని పేదరిక శాతాన్ని అంచనా వేసింది |
| 9. ప్రణాళికా సంఘం | 1996-97 | 29.2 శాతం | |
| 10. ఎన్ఎస్ఎస్ఓ | 1999-2000 | 26.1 శాతం | రూ. 211.30 గ్రామీణ ప్రాంతాల్లో, రూ. 454.11 పట్టణ ప్రాంతాల్లో |
| 11. ఎన్ఎస్ఎస్ఓ | 2004-05 | 27.5 శాతం | రూ. 350.6 గ్రామీణ ప్రాంతాల్లో, రూ. 538 పట్టణ ప్రాంతాల్లో |

www.sakshieducation.com

www.sakshieducation.com